జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 231 | హైదరాబాద్, నవంబరు 01 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య
# యుద్ధం జరగబోతోంది..
### రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



కొల్లాపూర్: తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. రెండో విడత ప్రచారంలో భాగంగా రెండు రోజుల నుంచి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణలో పర్యటించారు. ఇవాళ.. ప్రియాంక గాంధీ పర్యటించాల్సి ఉండగా.. అనారోగ్య కారణాలతో చివరి నిమిషంలో కొల్లాపూర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. దీంతో ఉమ్మడి మహమూబ్ నగర్‌లోని (మిగతా 2లో..)

## నా కలను నిజం చేసిన మొగోళ్లు..
# మొనగాళ్లు నా తెలంగాణ రైతులు : కేసీఆర్



హుజుర్‌నగర్ : రైతుబంధు పథకంతో ఇతర వ్యవసాయ పథకాలను అమలు చేయడంతో కేసీఆర్ కలను నిజం చేసిన మొగోళ్లు.. మొనగాళ్లు నా తెలంగాణ రైతులు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. హుజుర్‌నగర్ నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

రైతుబంధు పదాన్ని ఈ ప్రపంచంలో పుట్టించిందే కేసీఆర్ అని సీఎం తెలిపారు. రైతుబంధు మంచిది కాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తిడుతున్నాడు. దుబారా అని అంటున్నాడు. స్వామినాథనే హైదరాబాద్‌కు వచ్చి రైతుబంధు పథకాన్ని ప్రశంసించారు. ఇలా రైతుబంధు వద్దనే వారికి తగిన బుద్ధి చెప్పాలి. నవంబర్ 30న గుద్దుడు గుద్దితే పోలింగ్ బాక్సులు పగిలిపోవాలి అని కేసీఆర్ అన్నారు.

**వరి ధాన్యంలో పంజాబ్‌ను దాటేస్తాం..**

రైతుకు స్వేచ్ఛ ఉండాలనే ఉద్దేశంతోనే రైతుబంధు నగదు ఇస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. రైతుబంధు ఇవ్వడంతో పంటలు పండించుకుంటున్నారు. కేసీఆర్ కలను నిజం చేసిన మొగోళ్లు మొనగాళ్లు నా తెలంగాణ రైతులు. పంజాబ్ స్థానం తర్వాత మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తున్నాం. 30 లక్షల టన్నులు పండించే స్థాయి నుంచి 3 కోట్ల టన్నులు పండించే స్థాయికి ఎదిగాం. లిఫ్ట్‌లు పూర్తయితే 4 కోట్లకు వెళ్లి పంజాబ్‌ను దాటేస్తాం. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా తిట్టుడు రాజకీయం కాదు. అందుకే పార్టీల వైఖరి గురించి ఆలోచించాలి. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలి అని కేసీఆర్ సూచించారు.

**ఆయన ఎక్కడన్న పొలం దున్నిండా..?**

మూడు గంటల కరెంట్ అనేటోడు అసలు ఎక్కడన్న పొలం దున్నిండా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. (మిగతా 2లో..)

## భారత్ లో 'యాపిల్' కలకలం




ఢిల్లీ: భారత్ లో మరోసారి ఫోన్ ట్యాపింగ్ కలకలం రేగింది. అయితే ఈసారి యాపిల్ లాంటి ప్రఖ్యాత సంస్థ నుంచి హెచ్చరికలు వచ్చాయని ప్రతిపక్ష నేతలు ఆరోపించడం విశేషం. యాపిల్ ఫోన్లు వాడుతున్న నేతలకు ఈ హెచ్చరికలు వచ్చాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఉద్ధవ్ సేన ఎంపీ ప్రియాంక చతుర్వేది సహా మరికొంతమందికి ఈ హెచ్చరికలు వచ్చాయి. యాపిల్ ఐడీ ఆధారంగా స్టేట్ స్పాన్సర్డ్ అటాకర్స్.. ఐఫోన్, ఈ-మెయిల్స్ హ్యాక్ చేస్తున్నట్లు యాపిల్ హెచ్చరించింది. వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని సూచించింది. దేశంలోనే అతిపెద్ద డేటా చౌర్యం.. 81 కోట్ల మంది ఆధార్ డేటా డార్క్ వెబ్‌లో అలర్ట్ మెసేజ్ తో వెంటనే ప్రతిపక్ష నేతలు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ప్రాయోజిత దాడి అని ప్రత్యేకంగా తమకు వచ్చిన హెచ్చరికల్లో ఉందని, ప్రభుత్వం తమపై నిఘా పెట్టిందని మండిపడ్డారు. (మిగతా 2లో..)

## భారతీయులకు ఉచిత వీసా: థాయ్ లాండ్



బ్యాంకాక్ : పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు థాయ్ లాండ్ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్, తైవాన్ నుండి వచ్చే పర్యాటకులకు ఉచిత వీసాలను కల్పిస్తున్నట్లు నిర్ణయించింది. నవంబర్ నుండి వచ్చే ఏడాది (2024) మే వరకూ ఈ ఉచిత వీసా పథకం అమలులో ఉంటుందని థాయ్ లాండ్ ప్రభుత్వం ప్రకటించింది. భారత్, తైవాన్ నుండి వచ్చే వారు వీసా లేకుండా 30 రోజులు థాయ్ లాండ్‌లో పర్యటించవచ్చని తెలిపారు. మలేషియా, చైనా మరియు దక్షిణ కొరియా తర్వాత సుమారు 1.2 మిలియన్ల మంది పర్యాటకులతో ఈ ఏడాది భారత్ నాలుగవ స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో నిలిచిన చైనా పర్యాటకులకు ఇటీవల ఉచిత వీసా సౌకర్యాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. తాజాగా భారత్, తైవాన్‌లను అనుమతించింది. ప్రభుత్వ నివేదిక ప్రకారం.. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ 29వ తేదీ వరకూ 22 మిలియన్ల మంది థాయ్ లాండ్ సందర్శనకు వెళ్లారు. దీని ద్వారా 927.5 బిలియన్ బాట్ (25.67 బిలియన్ డాలర్లు) ఆదాయం సమకూరింది.

## డాక్టర్ అంజయ్య రజక ప్రగతి బాట పథకంతో రజకుల కుటుంబాల్లో..
# వెలుగులు నింపుతున్న ఆల్ తెలుగు ప్రజాపార్టీ
### పార్టీ మేనిఫెస్టోలో రజక సామాజిక వర్గంలో ఉన్న ప్రతి కుటుంబం లక్షాధికారి కావటానికి ఒక పథకం సృష్టి...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యం లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ "ఆల్ తెలుగు ప్రజా పార్టీ'' ప్రతీ బహుజన కులానికి ఒక అద్భుతమైన పథకంతో ఆయా కులాల అభివృద్ధికి బాటలు వేస్తుందని, తమ పార్టీ మేనిఫెస్టోలో రజక సామాజిక వర్గంలోని ప్రతి కుటుంబం లక్షాధికారి కావటానికి డాక్టర్ అంజయ్య రజక ప్రగతి బాట పథకం దోహదపడుతుందని పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంజయ్య రజక ప్రగతి బాట పథకాన్ని ప్రొఫెసర్ శ్రీనివాస్ శ్రీ గురు మూర్తి సహకారంతో రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా రజక సామాజిక వర్గం వారి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు.

ఈ పథకంలోని ముఖ్యమైన అంశాలు...

1 ధోబికాన తోపాటు షెడ్,సానిటరీ ఎక్విప్మెంట్స్ తో ప్రతి ఒక్క మండలంలో ఏర్పాటు చేయబడును

2, వాషింగ్ కి సంబంధించిన అన్ని కాంటాక్ట్స్ వీరికి ప్రయారిటీలో ఇవ్వబడును

3, వాషింగ్ కి సంబంధించిన వస్తువులు తయారు చేయటానికి అనగా సోప్స్ పౌడర్స్ ఎక్స్ట్రా తయారు చేసే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కి ట్రైనింగ్ ఇచ్చి అన్ని ఏర్పాట్లు చేసి మేడిన్ ఆంధ్ర పథకం ద్వారా గవర్నమెంట్ కూడా కొనేటట్లు చేయబడును

4. లక్షల కోట్ల బ్యాంకు రుణాలు ఎగవేసి,దేశము వదిలి పారిపోయే వారికి ఇస్తున్నారు ,అందువలన ఈ సమయంలో ఈ దేశ ఉత్పత్తిలో పాలుపంచుకునే వారికి రుణాలు, కోఆపరేటివ్ బ్యాంక్ ద్వారా రూ 1000/-నుంచి 10 లక్షల రూపాయలు వరకు పావల వడ్డీతో రుణ సదుపాయం.

5. బాల సైంటిస్టులకు ప్రోత్సాహమిన్వా ,ఒక్క సబ్జెక్టులో 80%మార్కులు కంటే ఎక్కువ వారిని ఆయా సబ్జెక్ట్స్ లో ఉన్నత స్థానాలకు ప్రమోట్ చేయడం తో పాటు ఉచిత విద్య కేజీ టు పీజీ .

6. ఉచిత వైద్య సదుపాయాలు మరియు మందులు కూడా సప్లై చేయబడును.

8. ఉద్యోగ కల్పన అన్ ఎంప్లాయ్మెంట్ హెరాఫో పథకంలో బాగంగా ప్రతి విద్యార్థికి ఉద్యోగం వచ్చేవరకు అన్ని రంగాల్లో ఉచితంగా ట్రైనింగు ఇస్తూ వసతి ఆహారం కూడా కల్పించబడును

9. బిసి ల్లో ,ఎస్సీ ల్లో,ఎస్టీల్లో కల్పమని కొన్ని కులాలు ,ఏబిసిడిలుగా చేయమని మరికొన్ని కులాలు ,25 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నరు.అందుకే సమన్యాయం కొరకు ,అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్.

10. కోటేశ్వరుడు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడు ,కానీ పేదవాడు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉంటారు ,అందుకే ,పోలీస్ వ్యవస్థ నుంచి రక్షణ గురించి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఆయన తెలిపారు.

## నవంబర్ 3 నుంచి నామినేషన్లు షురూ..
### ఏర్పాట్లన్నీ సిద్ధం చేసిన ఈసీ




హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం నవంబర్ 3న మొదలవనున్నాయి. శుక్రవారం నోటిఫికేషన్ వెలువడనున్నది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవనుండగా.. ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లను చేస్తున్నది. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 5న ఆదివారం నామినేషన్ల కార్యక్రమానికి సెలవు. ఎక్కడా వివాదాలు లేకుండా, పారదర్శకత కోసం ఆర్డీవో కార్యాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు.నామినేషన్ల స్వీకరణ 3న మొదలై 10వ తేదీ వరకు కొనసాగనున్నది. 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకు ఉపసంహరణ, అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. 30న ఓటింగ్ జరుగనున్నది. ఇదిలా ఉండగా.. ఎన్నికల కమిషన్ ఈ సారి పలు మార్పులు చేసింది. ఒక అభ్యర్థి గరిష్ఠంగా నాలుగు సెట్లు దాఖలు చేసే అవకాశం ఉండగా.. అఫిడవిట్ అసంపూర్తిగా ఉంటే.. రిటర్నింగ్ అధికారి సదరు అభ్యర్థికి నోటీసులు జారీ చేసి.. సవరించాల్సిందిగా సూచిస్తారు. అభ్యర్థి స్పందించకుంటే నామినేషన్ తిరస్కరించేందుకు అవకాశం ఉంటుంది.

## మహారాష్ట్రలో రిజర్వేషన్ చిచ్చు..
### కీలక ప్రకటన చేసిన షిండే ప్రభుత్వం..



మహారాష్ట్ర: రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ మరాఠాలు చేస్తున్న ఉద్యమం మహారాష్ట్రలో ఉగ్రరూపం దాల్చుతూనే ఉంది. బీడ్‌లో సోమవారం ఎమ్మెల్యే ఇంటిని కొందరు ఉద్యమకారులు నిప్పంటించారు. దీంతో బీడ్ జిల్లాలో పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు అక్కడ కర్ఫ్యూ విధించారు. నిన్నటి ఘటనకు సంబంధించి 50 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాజాగా కోటా ఉద్యమం ధారాశివ్ జిల్లాకు వ్యాపించింది. అక్కడ కూడా కర్ఫ్యూ విధించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో హింస చెలరేగుతోంది. (మిగతా 2లో..)

# కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..?
### రేవంత్ రెడ్డిపై మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రం



మాచారెడ్డి: కామారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేస్తానంటున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రం సంధించారు. కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..? అని మంత్రి ప్రశ్నించారు. మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాలో ఏర్పాటు చేసిన రామారెడ్డి, మాచారెడ్డి మండలాల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ప్రతిపక్షాల ఫ్యూజ్‌లు ఎగిరిపోయాయ్

సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 'సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని చెప్పడంతో ప్రతిపక్షాల (మిగతా 2లో..)

# బిఆర్ఎస్ ను గెలిపిస్తే భూములను గుంజుకోని అమ్ముకుంటుంది



చేవెళ్ల, అక్టోబర్ 31 (ప్రజాపాలన): బిఆర్ఎస్ ను గెలిపిస్తే భూములను గుంజుకొని అమ్ముకుంటదని, కెసిఆర్ చెప్పే మాయమాటలను నమ్మి మోసపోవద్దని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీమ్ భరత్ అన్నారు. మంగళవారం చేవెళ్ల చేవెళ్ల మండల తంగడపల్లి, మడికట్టు సింగప్పగూడ, న్యాలట,రామన్నగూడ ,పామేనా జాల గూడా గ్రామాలలో గడపగడపకు ,ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామిన భీమ్ భారత్, గ్రామ గ్రామాన నిరాజనాలతో మంగళ హారతులతో గ్రామాలలోని ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పామెన భీమ్ భరత్ మాట్లాడుతూఈ ఎన్నికల ప్రచారం లో భాగంగా అధికార పార్టీ నాయకులు మాయ మాటలు నమ్మి మోనపోవద్దని, బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా పరిపాలన కొనసాగిస్తూ కాలక్షేపం చేసస్తూ, ప్రజాధనాన్ని వృధా చేస్తుందని అన్నారు. మన రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదు కానీ బాధల తెలంగాణ అయిందని, ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇయ్యలేదని, రైతులకు రుణమాఫీ చెయ్యలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిలేని నిరుపేదలకు , దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, చెప్పి మోసం చేశారని, అభివృద్ధి పేరుతో ఇందిరాగాంధీ నిరుపేదలకు ఇచ్చినటువంటి అసైన్డ్ భూమిని (లవాని) గుంజుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్ళు నిధులు నియామకాలు అనే నినాదంతో, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో, యువత నిరుద్యోగులగా మిగిలిపోయారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాన చెప్పి ,10 సంవత్సరాలనుండి మనలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఎలక్షన్ టైం లో మాత్రమే ప్రజాక్షేత్రంలోకి వస్తారని, బి ఆర్ ఎస్ ,బిజెపి పార్టీలకు ఓటు ద్వారా, తగిన గుణపాఠం చెప్పాలని, కోరారు. ఇప్పటివరకు ప్రజలను మోసం చేసే నాయకులు ఉంటారు కానీ నాయకులను మోసం చేసే ప్రజలు ఉండరు అని అన్నారు. తెలంగణ ఇచ్చిన సోనియా గాంధీ మనం తీర్చుకోవాలంటే, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిబహుమతిగా ఇవ్వాలని, గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తుందని, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ , ఆరు గ్యారెంట పథకాలను తక్షణమే అమలు చేస్తుందని, హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చూపుల సత్యనారాయణ రెడ్డి, వీరేందర్ రెడ్డి ,చేవెళ్ల సర్పంచ్ శైలజ నాగిరెడ్డి, దేవర వెంకట రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి పెంటరెడ్డి, పెంటయ్య గౌడ్, భార్గవరావ్, దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ పై హర్షం వ్యక్తం చేసిన టిడిపి అభిమానులు



మధిర అక్టోబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో వైయస్సార్ సెంటర్లో చంద్రబాబు బెయిల్ కు వర్షం వ్యక్తం చేసి ఆనందం వ్యక్తం చేసుకుని స్వీట్లు పంచుకున్న టిడిపి నాయకులు అక్రమ కేసులో 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్ లో నిర్బంధంలో వున్న చంద్రబాబు గ, హైకోర్ట్ ఆదేశాలపై ఈరోజు విడుదలయిన సందర్భంగా మధిరలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తిన బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేసారుసుందరయ్య చౌరస్తాలో కార్యకర్తలను ఉద్దేశించి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ, బాబు గారి కేసులో సత్యమే గెలిచిందని, పైశాచిక మనస్తత్వంతో జగన్ రెడ్డి ఎన్ని యిబ్బందులు పెట్టినా, చివరకు న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. చంద్రబాబు న్యాయపోరాటంలో తొలి విజయం ఈ బెయిల్ రావటమని, జగన్ రెడ్డికి స్నేహ హస్తం అందిస్తున్న కెసిఆర్ ఓటమే లక్ష్యంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని తెలిపారు రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ బాబు అక్రమ కేసుల బనాయించటంలో సూత్రధారులు, పాత్రధారులధారులు మోడీ, జగన్ రెడ్డి లు వాళ్లకు వంతపాడే కెసిఆర్ లను ప్రజలు పాతాళానికి తొక్కేరోజు దగ్గరలో వుందని తెలిపారు.కార్యక్రమంలో మల్లాది హనుమంతరావు, వేమూరి సునీల్, మార్నేడి పుల్లారావు, చెరుకూరి కృష్ణారావు,టిడిపి మహిళా రాణి, కోనేరు రాణి, గద్దల ప్రకాశరావు, చటారి మునలి, పాశం రామనాథం, రావి కోటేశ్వరరావు, వట్టికొండ నాగేశ్వరరావు, వాసిరెడ్డి ఉపేంద్ర, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వాసిరెడ్డి ఈశ్వరరావు, చావా శివాజి, గద్దం రమేష్, మేడా వెంకటేశ్వరరావు, దేవభక్తుని వెంకట్, యడవల్లి నాగభూషణం, జట్ల సత్యనారాయణ, నూకారపు నరసింహారావు, షేక్ జాని, కర్నాటి వీరభద్రరావు, నాగులంచ శ్రీను, నెల్లూరి రవి, చావా రాము, తేళ్ల శివ కోటేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వరరావు, పత్తిపాటి కృష్ణారావు, యర్రం వెంకట కృష్ణ, అనుమోలు సతీష్ చెరుకూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొని స్వీట్లు పంచి, బాణసంచా కాల్చి బాబు విడుదలపట్ల హర్షం వ్యక్తం చేసారు

# కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..?

(మొదటి పేజీ తరువాయి)



ఫ్యూస్‌లు ఎగిరిపోయాయి. కామారెడ్డి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుంది. రాష్ట్రం మొత్తం కామారెడ్డి వైపు చూస్తున్నది. గంప గోవర్ధన్ ఆహ్వానం మేరకు సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారు. ఒక నాయకునికి కావల్సింది ప్రాంతం అభివృద్ధి, ప్రజల సంక్షేమం. రాష్ట్రంలోని 119 నియోజిక వర్గాల ప్రజలు కేసీఆర్ గారిని అభిమానిస్తున్నారు. కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేయడం మన అదృష్టం. ప్రభుత్వం వచ్చాక వచ్చే అరు నెలల్లో మద్దిమల్ల నుంచి మాచారెడ్డికి కాళేశ్వరం ద్వారా సాగునీరు తీసుకొస్తాం' అని అన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది

'గిరిజన బిడ్డల పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. రాబోయే రోజుల్లో అర్హులందరి పోడు భూములకు పట్టాలు ఇస్తాం. 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన నాయకుడు కేసీఆర్. కామారెడ్డి కోసం రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేస్తరు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటు వేస్తే తప్పు చేసిన వాళ్లం అవుతాం. సిమెంట్, సలకా ఇచ్చే నాయకులను నమ్మవద్దు. షబ్బీర్ అలీ కామారెడ్డి నుంచి పోటీ చేయడానికే భయపడుతున్నడు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కామారెడ్డి నుండి పోటీ చేయాలి. కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా' అని మంత్రి ప్రశ్నించారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే చీకటి రోజుల్లోకి

'మాచారెడ్డి మండలం ఉద్యమాల గడ్డ. గత ప్రభుత్వాలు బాగా పని చేసి ఉంటే ఇప్పుడు ఇంత గోస ఉండేది కాదు. 11 దఫాలు 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్ల రైతుబంధు సాయం అందించిన నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త. ఇప్పుడు 24 గంటల కరెంట్. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్ తెలంగాణకు వచ్చి తమ రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇస్తున్నమని అన్నడు. అది చూసి మన రైతులు ముక్కున వెలేసుకున్నరు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మళ్ళీ చీకటి రోజుల్లోకి వెళ్తాం. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలి' అని మంత్రి కేటీఆర్ సూచించారు.

మనిషి పుట్టుక నుంచి చచ్చేదాకా కేసీఆర్ పథకాలు

'మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేల చొప్పున అర్హులైన ఆడబిడ్డలకు ఇస్తాం. కేసీఆర్ భీమా పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన అన్ని కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పిస్తాం. ఇప్పుడు తెలంగాణలో 3.5 కోట్ల టన్నుల వరి ధాన్యం పండిచే స్థాయికి ఎదిగాం. దేశంలో వరి ధాన్యం ఉత్పత్తిలో ఒకప్పుడు 15వ స్థానంలో ఉన్న మనం ఇప్పుడు మొదటి స్థానానికి చేరాం. అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం ఇస్తాం. మన రాష్ట్రంలో మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకూ కేసీఆర్ పథకాలు ఉన్నాయి' అని మంత్రి చెప్పారు.

హనుమంతుడి గుడిలేని ఊరు.. కేసీఆర్ పథకంరాని ఇల్లు లేదు

'తెలంగాణలో హనుమంతుని గుడిలేని ఊరు లేదు. కేసీఆర్ పథకం లేని కుటుంబం లేదు. కార్యకర్తలే కథానాయకుల్లా మారి ప్రజలు ఓట్లు వేసే విధంగా ప్రయత్నం చేయాలి. రాష్ట్రంలో ఎక్కడరాని భారీ మెజారిటీ కామారెడ్డి నుంచి రావాలే. 30 రోజులు కార్యకర్తలందరూ కష్టపడి పనిచేయండి. కామారెడ్డిని సిరిసిల్ల కంటే ఎక్కువ చూసుకుంటా' అని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, ఫుడ్స్ కార్పోషన్ మాజీ చైర్మన్ తిర్మల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కార్మికులందరూ ఐక్యంగా ఉండి కార్మిక హక్కులను కాపాడుకోవాలి

### ఏ ఐ టి యూ సి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి




చేవెళ్ల అక్టోబర్ 31 (ప్రజాపాలన): ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో లోని అనెక్స్ గ్లాస్ కంపెనీ దగ్గర ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన భారత దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని 104 సంవత్సరాల గొప్ప చరిత్ర ఉన్న కార్మిక సంఘం అని భారతదేశాన్ని బ్రిటిష్ వాళ్లు పరిపాలిస్తున్న తరుణంలో స్వాతంత్రం కోసం పోరాటం చేస్తున్న కార్మికులందరూ కలిసి ఒక సంఘంగా ఏర్పడి ఆ రోజుల్లోనే 44 రకాల చట్టాలను పోరాడి సాధించుకున్నారని ఇప్పుడున్న పాలకపక్షాలు కార్పొరేట్ శక్తులకు తలొగ్గి పోరాడి సాధించకుండా నలభై నాలుగు రకాల చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కనీస వేతనాలు లేక పది సంవత్సరాలు గడిచిపోయిన వేతన సవరణ లేక కార్మికుల కొనుగోలు శక్తి రోజుకు తగ్గుతుందని మార్కెట్లో పెరిగే ధరలకు అనుకూలంగా కార్మికుల జీతభత్యాలు ఈ ప్రభుత్వాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల కార్యదర్శి డి శివయ్య సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్ గండిపేట్ మండల పార్టీ కార్యదర్శి బాబురావు మండల కార్యదర్శి మల్లేష్ కార్మికులు నరసింహులు పురుషోత్తం మాధవరెడ్డి ఇంద్రారెడ్డి శ్రీకాంత్ శేఖర్ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు

# దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం జరగబోతోంది..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ కొల్లాపూర్ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కొల్లాపూర్ సభ అనంతరం మేడ్చల్, మల్కాజ్ గిరి, కుత్బుల్లాపూర్ సభల్లో రాహుల్ పాల్గొని ప్రసంగిస్తారు. ప్రియాంక గాంధీ పర్యటన రద్దవ్వడంతో ఒక్కరోజు ముందుగానే తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ.. కొల్లాపూర్ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. వాస్తవానికి ఇక్కడకు ప్రియాంక గాంధీ రావాలని.. కానీ, తాను ఇక్కడకు వచ్చానని.. ఇది రాజకీయ అనుబంధం కాదని.. కుటుంబ అనుబంధమంటూ తెలిపారు. ఈ రోజు కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ సమావేశం ఉన్నా.. తమ దగ్గరికి రావాలన్న ఉద్దేశంతో వచ్చానంటూ తెలిపారు.

ఈ ఎన్నికల్లో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య పోరు జరగబోతుందని రాహుల్ పేర్కొన్నారు. ఒకవైపు కేసీఆర్ కుటుంబం.. మరోవైపు యావత్ తెలంగాణ సమాజం.. మహిళలు, నిరుద్యోగులు ఉన్నారంటూ రాహుల్ పేర్కొన్నారు. దొరల తెలంగాణలో ఏం జరుగుతోందో అందరికీ తెలిసిందేనంటూ తెలిపారు. ఈ ప్రభుత్వం అందరినీ మోసం చేసిందని.. అవినీతికి పాల్పడిందంటూ పేర్కొన్నారు. బీఆర్ఎస్.. బీజేపీ లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాయంటూ తెలిపారు.

తమది దొరల పాలన కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని.. పేదలకు భూములు పంచామని రాహుల్ గాంధీ తెలిపారు. తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, సింగూర్ ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ధరణి ఫోర్టల్ వల్ల నష్టం జరిగిందని తెలిపారు. కేవలం కేసీఆర్ కుటుంబానికి, వాళ్ల ఎమ్మెల్యేలకే లాభం చేకూరిందని తెలిపారు.

# మహారాష్ట్రలో రిజర్వేషన్ చిచ్చు..

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు కోరుతూ మహారాష్ట్రలో మరాఠాలు చేస్తున్న ఆందోళనకు అక్కడి ప్రభుత్వం స్పందించింది. ఈ సందర్భంగా షిండే నేతృత్వంలోని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. %ఆదీజ% రిజర్వేషన్లు పొందేందుకు అవసరమైన కున్బీ కుల సర్టిఫికేట్లు జారీకి చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. ఈ విషయంలో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ షిండే కమిటీ అందించిన తొలి నివేదికను మహారాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

మనోజ్ జారంగేతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం ఏక్‌నాథ్ షిండే..

మరోవైపు మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ.. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మనోజ్ జారంగేతో సీఎం ఏక్‌నాథ్ షిండే ఫోన్‌లో చర్చలు జరిపారు. రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. దీక్ష విరమించాలని సీఎం విజ్ఞప్తి చేయడంతో జారంగే వెనక్కి తగ్గారు. దాదాపు అరగంట సేపు ఫోన్‌లో సీఎం మాట్లాడారు. దీక్ష విరమించాలని విజ్ఞప్తి చేశారు. ఏడు రోజుల క్రితం జారంగే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటం, రాష్ట్రంలో హింస చెలరేగడంతో సీఎం షిండే జారంగేతో చర్చలు జరిపారు.

# భారత్ లో 'యాపిల్' కలకలం

(మొదటి పేజీ తరువాయి)

యాపిల్ సంస్థ నుంచి వచ్చిన మెసేజ్ లను వారు సోషల్ మీడియాలో షేర్ చేశారు. మోదీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విపక్ష ఎంపీలు, నేతలపై కేంద్రం నిఘా పెట్టిందని ఆయన ఆరోపించారు. ప్రశ్నించేవారి నోళ్లు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని, అదానీ కోసమే ఫోన్ ట్యాంపింగ్ లు చేస్తున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాంపింగ్ లకు భయపడేది లేదని రాహుల్ స్పష్టం చేశారు. కావాలంటే తన ఫోన్ ఇస్తానని, తీసుకోవాలని సవాల్ విసిరారు. ప్రతిపక్ష నేతల ఆరోపణలపై కేంద్రం స్పందించింది. ఈ ఆరోపణలు నిరాధారమైనవి అని కొట్టిపారేసింది. యాపిల్ సంస్థను వివరణ కోరాలని, కంపెనీ స్పందనపై అసంతృప్తిగా ఉంటే పోలీస్ కేసు పెట్టాలని ప్రతిపక్ష నేతలకు కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా వారిని ఎవరు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఐటీకి సంబంధించిన స్టాండింగ్ కమిటీకి స్వయంగా కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ చైర్మన్‌గా ఉన్నారని, ఈ విషయంలో యాపిల్ కంపెనీని ఎందుకు వివరణ కోరడం లేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు.

# నా కలను నిజం చేసిన మొగోళ్లు.. మొనగాళ్లు నా తెలంగాణ రైతులు : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)



నీకు ఎవుసం లేదు.. ఎద్దు లేదు.. హైదరాబాద్‌లో ఎయిర్ కండీషన్‌లో ఉండవడితివి. నేనేమో రైతును.. అన్నీ నాకు తెలుసు. ఇక రాహుల్ గాంధీ నాగలి దున్నిండో, ఎవుసం ఉందో తెలియదు కానీ నాకు.. ధరణిని తీసేస్తాం అంటున్నరు. ఒక రైతుకు ఏడెనిమిది భర్తలు ఉండేవారు. ఈ భాదలన్నీ నాకు తెలుసు. తెల్లారేసరికి భూములు వేరే వారి మీద ఎక్కించేవారు. ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తామని భట్టి విక్రమార్క అంటున్నడని కేసీఆర్ ధ్వజమెత్తారు.

**మీ భూమిని మార్చే దమ్ము ముఖ్యమంత్రికి కూడా లేదు..**

ధరణి పుణ్యమా అని నేరుగా రైతుబంధు నగదు మీ ఖాతాలో పడుతుంది అని కేసీఆర్ తెలిపారు. రైతుబీమా కూడా నేరుగా మీకు అందుతుంది. ధాన్యం డబ్బులు కూడా ఖాతాలో పడుతున్నాయి. మరి ధరణి తీసేస్తే పైరవీకారుల రాజ్యం వస్తుంది. మీ భూమిని ముఖ్యమంత్రికి కూడా మార్చే దమ్ము లేదు. ప్రభుత్వం తన పెత్తనం అధికారాన్ని వదులుకోని ఆ అధికారాన్ని మీకు ఇచ్చింది. ఈ అధికారాన్ని పోగొట్టుకుంటారా? అనేది ఆలోచించాలి అని కేసీఆర్ రైతులకు సూచించారు.

**శపథాలు కాదు.. పని కావాలి..**

సైదిరెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించండి.. హుజుర్‌నగర్‌కు కావాల్సినవి చేసి పెడుతాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఉత్తమ్ మాట్లాడితే గడ్డం తీసుకోను అని శపథం చేస్తడు. ఆయన గడ్డం తీసుకుంటే, తీసుకోకపోతే ఎంత..? నీ శపథాలు కాదు పని కావాలి. నీళ్లు, కరెంట్ కావాలి. అందుకోసం సైదిరెడ్డిని గెలిపించండి అని కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎరడపల్లిలో ఎమ్మెల్యే రసమయి ప్రచార యాత్ర



శంకరపట్నం అక్టోబర్ 31 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం ఎరడపల్లిలో గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ, బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

**హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సురేష్ చారి, అక్టోబర్ 31) : హిందూ మతంపై అనుచిత వాక్యాలు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని, హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షుడు సైదం నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాషాయ కండువా ఆదివాసులను నాశనం చేసే కండువా, మత కల్లోలాలు సృష్టించే కండువా అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారని అన్నారు. ఈ వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకొని హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు. లేదంటే ఈ ఎన్నికల్లో హిందువులంతా ఏకమై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని చిత్తుగా ఓడిస్తామన్నారు. ఇంకా ఎంతటి వారైనా గానీ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డల ప్రణయ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయి, కరణ్, సంజయ్, శ్రీకాంత్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పిఏ డబ్బులు తీసుకుని మోసం చేశాడని ఆరోపణ

**న్యాయం చేయాలంటూ మహిళ ఆవేదన**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 31 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఎమ్మెల్యే పిఏ సంపత్ కుమార్ తమ దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేశాడని, తనకు న్యాయం చేయాలంటూ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళితే మంగళవారం జిల్లాలోని తిర్యాని మండలం గిన్నెదరి గ్రామానికి చెందిన సిడం సంధ్య జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి విజయరావ్ 2022 ఆగస్టు 25వ తేదీన ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి మరణించారని తెలిపారు. ప్రభుత్వ నుండి రావలసిన గ్రాట్యూటీ, ఇతర బెనిఫిట్స్ ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉండగా గంటలో ఎకౌంటు లో పడే విధంగా చేస్తానని ఎమ్మెల్యే పీఏగా పనిచేసిన సంపత్ నమ్మించాడని అన్నారు. దీనికి గాను తనకు 2,05,000 వేల రూపాయలు కమిషన్ గా అడగగా 1,80,000 ఫోన్ పే చేశామని తెలిపారు. ఈ సంఘటన జరిగి రెండు నెలలు గడిచినప్పటికీ తమ డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టాల్సి వస్తుందని తెలిపారు.

## అభ్యర్థులు ప్రవర్తనా నియమావళి పాటించాలి



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 31, ప్రజాపాలన :శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోటీ చేయు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసేందుకు నామినేషన్ స్వీకరణ కేంద్రానికి వచ్చే సమయంలో నిబంధనలు పాటించాలని, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల వ్యాసార్థం లోపు నామినేషన్ దాఖలు అభ్యర్థితో సహా 5 మందికి అనుమతి ఉంటుందని, మొత్తం 3 వాహనాలను అనుమతించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల నియోజకవర్గాలలో నామినేషన్ దాఖలు చేసేందుకు స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ టికెట్ లేకున్నా పార్టీ గెలుపుకు కృషి చేస్తా: మర్రి నిరంజన్ రెడ్డి




ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 31 ప్రజాపాలన ప్రతినిధి :మర్రి నిరంజన్ రెడ్డి భవిష్యత్ కార్యాచరణ సమావేశం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని సాయి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి తన అనుచరులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులతో కలిసి సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మర్రి నిరంజన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను, కార్యకర్తలు, నాయకులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న సందర్భాలను గుర్తుచేస్తూ అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడిని గుర్తించకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు, నాయకులు కార్యకర్తలు నాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ రాలేదని ఎవరు కూడా అధైర్య పడోద్దని ఆన్నారు, కార్యకర్తలు నాయకులు నా అభిమానులు నిరాశ చెందోద్దు ఆన్నారు, సర్పంచ్,ఎంపీపీ, జడ్పిటిసి, కౌన్సిలర్ గా నియోజకవర్గంలో అభివృద్ధి కృషి చేశానన్నారు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోసారి పునరాలోచించి పార్టీ టికెట్, బి ఫామ్ మర్రి నిరంజన్ రెడ్డి గారికిలి కేటాయించాలన్నారు, నియోజకవర్గ అభివృద్ధికి మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించాలన్నారు, నిత్యం ప్రజలలో ఉండే నాయకుడికి కాకుండా ఎన్నికల సమయంలో తిరిగే నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం చాలా బాధాకర విషయం అన్నారు, ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న తనకే కాంగ్రెస్ పార్టీ బీఫామ్ కేటాయించాలని అన్నారులి, గత 23 సంవత్సరాలుగా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేశానన్నారు, కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించానన్నారు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు ఎవరు ఏ ఆపదలో ఉన్న వారిని పరామర్శించి ఆర్థిక సాహాయం అందించి అండగా నిలిచాను అన్నారు, ఈ సంవత్సరం కూడా ఎలక్షన్స్ ముగిసిన వెంటనే స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందిస్తానని తెలిపారు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ప్రజలు కోరుకుంటున్నారు అని అన్నారు, కరోనా విపత్కర పరిస్థితిలో నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా బయట తిరగలేదన్నారు, తాను నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ కి, ఆర్థిక సాహాయంతో పాటు నిత్యవసర సరుకులు, కరోనా కిట్స్ అందించానని తెలిపారు, నా అనుచరులు, అభిమానులు, కార్యకర్తల సూచన మేరకు మరో రెండు రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెన్నార్ యువసేన సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మేయర్ వెంకట్ రెడ్డి ప్రీతి రెడ్డి**



మేడిపల్లి, అక్టోబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి)అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనిపీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ ప్రీతి రెడ్డి కోరారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అధ్వర్యంలో 25వ డివిజన్ కాలనీల మహిళతో ఏర్పాటు చేసిన సమావేశనికి ముఖ్యఅతిధులుగా బీఆర్ఎస్ నాయకురాలు డా,, ప్రీతి రెడ్డి,మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన పథకాలను, పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ క్రాంతి కాలనీ,విహరిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ,సాయి హిల్స్ కాలనీల మహిళలు చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ముందుకొచ్చారు.

## పదవ తరగతి విద్యార్థులకు లక్ష్య అభ్యాస దీపికల పంపిణీ

**మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 30 (ప్రజాపాలన,ప్రతినిధి) :జిల్లాలోని ప్రభుత్వ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు మరియు తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ లోని 10వ తరగతి విద్యార్థులకు గణిత,భౌతిక జీవశాస్త్ర మరియు సాంఘిక శాస్త్ర సబ్జెక్టులకు సంబంధించి లక్ష్య అభ్యాస దీపికలు మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులకు లక్ష్య మాడ్యూల్స్ ను సోమవారం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ పంపిణీ చేశాను. పదవ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 31వ తేదీ లోపు సిలబస్ పూర్తి చేయాలని, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో రూపొందించినటువంటి ఈ లక్ష్య అభ్యాస దీపికల ద్వారా పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఆసిఫాబాద్ లో జరిగినటువంటి ఈ పంపిణీ కార్యక్రమంలో బుక్ డిపో మేనేజర్ సత్యనారాయణ మరియు స్పెషల్ ఆఫీసర్ ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 31 (ప్రజాపాలన,ప్రతినిధి) : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని గ్రేహౌడ్స్ అడిషనల్ డిజిఎం విజయ్ కుమార్, ఎస్ఐబి ఐజి ప్రభాకర్ రావు, తెలిపారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి సమన్యాయ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టు కదలికలపై తీసుకోవలసిన ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చెర వేర్చుకోవాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ నుండి అలితాల విడుదల వరకు ఎన్నికల ప్రతి దిశలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, ఎలాంటి పొరపాట్లకు కావు లేకుండా జిల్లాకు అదనంగా కేటాయించిన కేంద్ర పారా మిలటరీ బలగాలను ఉపయోగించి ప్రతిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అంతర్రాష్ట్ర చెక్పోస్టుల వద్ద నిఘా పెంచాలని అక్రమ నగదు, మద్యం, తరపరా పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, వేణుగోపాల్ రావు, ఆదిలాబాద్ ఎస్పీ ఉదయ్ కుమార్, నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ అచ్చే శ్వర్ రావు, కమాండెంట్ విజయ్ రాఘవన్, డీఎస్పీలు వెంకటరమణ, కరుణాకర్, రమేష్, ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ఆధ్వర్యంలో చేరికలు

**టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు పోల్కర్ సాయిరాం టీం**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 31 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ఆధ్వర్యంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల్కర్ సాయిరాం100 మంది కమిటీ సభ్యులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం కోవ లక్ష్మి నివాసంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ ఫలాలు తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా ఉన్నాయని, రాబోయే రోజుల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కోవ లక్ష్మి భారీ మెజారిటీతో గెలిపించాలని, అలాగే రాష్ట్రంలో మూడోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కెసిఆర్ ను చూడాలని కోరుతున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు ఇగురపు శ్యామ్, శ్రీకాంత్, పవన్, మహేష్, రాజ్ కుమార్, పెద్ద ఎత్తున యువత పార్టీలో చేరారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 31, ప్రజాపాలన : భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన ఉక్కుమనిషి, దేశ ప్రజలంతా ఒక్కటేనని, మనం భారతీయులమనే భావన తీసుకువచ్చి ప్రజలందరినీ ఏకతాటిపై నిలిపిన మహామనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ సమైఖ్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రీయ విద్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు తలపెట్టిన 2కె రన్ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పలేట్ కీలక పాత్ర పోషించారని, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను విలీనం చేశారని, అదే సమయంలో నిజాం సర్కార్ పాలిస్తున్న హైదరాబాద్ సంస్థానాన్ని నిజాంను ఎదురించి దేశంలో విలీనం చేశారని తెలిపారు. భారతదేశ తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా విశిష్ఠ సేవలు అందించారని, అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఐకమత్యం అనే నినాదంతో కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత బేధాలు లేకుండా దేశంలోని ప్రజలందరినీ ఏకం చేసి దేశ సమైఖ్యతను ప్రపంచానికి చాటారని తెలిపారు. అనంతరం జిల్లాలోని నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, ఎస్.సి. కార్పొరేషన్ డి.డి. దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, ముఖ్య ప్రణాళిక అధికారి జి. సత్యంలతో కలిసి దేశ సమగ్రత, సమైఖ్యత, అంతర్గత భద్రతను కాపాడతామని, దేశాభివృద్ధికి కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల కమల్ రాజు గెలుపును కాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారం



మధిర రూరల్ అక్టోబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో మాటూరు గ్రామంలో జోరుగా సాగుతున్న బి ఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కమల్ రాజు ని ఈసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను ప్రతి ఇంటికి తెలియజేసి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపోతు కోటేశ్వరరావు, మేడిశెట్టి నాగేశ్వరరావు ఎంపీటీసీ ఆడపాల వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం


బుధవారం 01, నవంబరు 2023

# ప్రమాదకరమైన ఆర్ఎస్ఎస్ దృక్కోణం !

భగవత్, మోడీలు చేస్తున్న ప్రసంగాలు చూస్తుంటే, హిందూత్వ నిరంకుశ రాజ్యస్థాపన దిశగా వారి యత్నాలు ఉన్నాయనేది స్పష్టం. అన్ని 'పరాయి' శక్తులను ఏరిపారేసేందుకు విద్యా వ్యవస్థను, బహుళ సంస్కృతుల వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటారు. ఈ వినాశకరమైన, ప్రమాదకరమైన లక్ష్యాన్ని సాధించేందుకు ఆర్ఎస్ఎస్, మోడీ ప్రభుత్వం పూర్తిగా పెనవేసుకుని తన విశృంఖుల రూపాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఆర్ఎస్ఎస్ ఈ పదాన్ని అరువుకు తెచ్చుకోవడంలో ఉద్దేశం తెలిసిందే. ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు సిద్ధాంతాన్ని, భారతీయ సమాజాన్ని, సంస్కృతిని ఏకరూపతగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ పద్ధతుల్ని విమర్శించే వామపక్ష, ప్రజాతంత్ర శక్తులన్నిటిపై 'కల్చరల్ మార్క్సిజం' అనే ముద్ర వేస్తోంది. నాగ్‌పూర్‌లో ఏటా విజయదశమి ర్యాలీలో ఆర్ఎస్ఎస్ చీఫ్ చేసే ప్రసంగంలో సంఘ పరివార్‌కు సంబంధించి కొన్ని అధికారిక ప్రకటనలు వుంటాయి. గత కొన్నేళ్ళుగా సాగిన విజయదశమి ప్రసంగాల మాదిరిగానే ఈ ఏడాది అక్టోబరు 24న జరిగిన ర్యాలీలో కూడా మోహన్ భగవత్ ప్రసంగం ఇదే థీమ్‌తో సాగింది. మోడీ ప్రభుత్వంతో సంఘ్ పూర్తిగా పెనవేసుకుపోయింది. ఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంతో నడిచే ప్రభుత్వ ప్రాపంచిక దృక్కోణాన్ని వివరించింది. ఈసారి, మోహన్ భగవత్ ప్రసంగం రాబోయే లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధతను ప్రస్తావించింది. బిజెపికి, ప్రభుత్వానికి వెనుక దన్నుగా వుండాలంటూ ఆర్ఎస్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. భారతదేశాన్ని మహత్తర శక్తిగా రూపొందించేందుకు మోడీ ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తోందంటూ భగవత్ వ్యాఖ్యానించారు. అయితే భారత్ పురోగమించాలని కోరుకోని కొంతమంది వ్యక్తుల వల్ల కొత్త ముప్పు ఎదురవుతోందని భగవత్ వ్యాఖ్యానించారు. "అందుకే వారు సమాజంలో వివక్ష సృష్టించడానికి, నిర్మాణాత్మక సమిష్టి కృషిని విచ్ఛిన్నం చేయడానికి యత్నిస్తుంటారు. వేర్పాటువాదాన్ని, ఘర్షణను సృష్టిస్తుంటారు." ఈ విధ్వంసకర శక్తులను "సాంస్కృతిక మార్క్సిస్టులు లేదా వోక్ లేదా మేల్కొలుపు వ్యక్తులు"గా ఆయన వ్యాఖ్యానించారు. ఈ శక్తులు ఎలా పని చేస్తుంటాయో ఒక చీకటి దృశ్యాన్ని చిత్రించారు. "వారి పద్ధతిలో మీడియాను, విద్యారంగాన్ని పూర్తిగా నియంత్రిస్తారు. విద్య, సంస్కృతి, రాజకీయాలు, సామాజిక వాతావరణాన్ని అయోమయానికి గురిచేయడం, గందరగోళ పరచడం, అవినీతి రంగాల్లోకి నెట్టడం వంటివి వుంటాయి." అని సెలవిచ్చారు. ఈ వంకర, టింకరలతో కూడిన, నిగూఢమైన సూత్రీకరణలు దేనితో రూపొందాయి? 'సాంస్కృతిక మార్క్సిస్టులు' అని ఒక పదాన్ని భగవత్ ఉపయోగించడం ఆసక్తికరం. అంతర్జాతీయంగా మితవాదులు, నయా ఫాసిస్ట్ వర్గాలు ఈ పదాన్ని ఉపయోగిస్తూ వుంటాయి. వారు పేర్కొన్న ప్రకారం, 'సాంస్కృతిక మార్క్సిజం' అనేది పశ్చిమ దేశాల నైతిక విలువలను, నాగరికతను ధ్వంసం చేసి, రాజకీయ దిద్దుబాటు అనే ఉన్నత భావనను విధించే ఒక కుట్ర. ఆర్ఎస్ఎస్ ఈ పదాన్ని అరువుకు తెచ్చుకోవడంలో ఉద్దేశం తెలిసిందే. ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు సిద్ధాంతాన్ని, భారతీయ సమాజాన్ని, సంస్కృతిని ఏకరూపతగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ పద్ధతుల్ని విమర్శించే వామపక్ష, ప్రజాతంత్ర శక్తులన్నిటిపై 'కల్చరల్ మార్క్సిజం' అనే ముద్ర వేస్తోంది. వాస్తవానికి, 1920ల్లో మార్క్స్ నుండి వారు దూరంగా వెళ్లిపోయారని మోహన్ భగవత్ స్వయంగా అంగీకరించినపుడు, సాంస్కృతిక మార్క్సిజం అనే దానికి అర్ధముందా ? జాతి దురహంకారం వివిధ రకాల మైనార్టీల పట్ల వివక్షకు వ్యతిరేకంగా మాట్లాడే వారిపై దాడికి 'వోక్', 'వోక్ కల్చర్' అన్న పదాలను కూడా మితవాద శక్తులు ఉపయోగిస్తుంటాయి. అయితే, ఇక్కడ కూడా, 'వోక్'ను ఆచరించేవారు మార్క్సిస్టులు కాదు, పశ్చిమ దేశాల్లో బూర్జువాలు–ఉదారవాదులే దీనిని ఆచరిస్తుంటారు. భారతీయ సంస్కృతి నుండి వేరు పడినందుకు భారత్‌లోని వామపక్ష శక్తులపై దాడి చేసేందుకు అల్ట్రా–కన్జర్వేటివ్‌ల హక్కును భగవత్ గుడ్డిగా అనుకరించారు. తద్వారా విద్యా వ్యవస్థకు మతం రంగు పులమడానికి, జెఎన్‌యు వంటి విశ్వవిద్యాలయాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో జరుగుతున్న యత్నాలను సమర్ధించుకోవాలని చూస్తోంది. విద్యా రంగం మాదిరిగానే, మీడియాను కూడా నియంత్రించడానికి, అణచివేయడానికి వారు ప్రయత్నిస్తున్నారు. 'న్యూస్ క్లిక్'పై దాడి ఈ కోవకు చెందినదే. ఆర్ఎస్ఎస్ చీఫ్ వాస్తవ లక్ష్యం వామపక్షాలు. పూణేలో ఇటీవల ఒక పుస్తకావిష్కరణ సభలో ఆయన చేసిన ప్రసంగాన్ని చూసినట్లైతే, ఈ విషయం స్పష్టమవుతుంది. విద్యా వ్యవస్థలోకి, ఇతర వ్యవస్థల్లోకి చొచ్చుకుపోయిన వామపక్ష ఆవరణానికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని ఆ కార్యక్రమంలో ఆయన పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం వివిధ సామాజిక అణచివేతలకు గురైన గ్రూపులు తమ హక్కుల కోసం గట్టిగా నినదించటం ఆర్ఎస్ఎస్‌ను ఎక్కువగా కలవర పరుస్తోరది. ఏ రాష్ట్రం లేదా ప్రాంతీయ ఆకాంక్షలనైనా విచ్ఛిన్నకరమైనవిగానే పరిగణిస్తోంది. మణిపూర్‌లో హింస, ఘర్షణలు విదేశీ, విధ్వంసకర శక్తుల కారణంగా చోటు చేసుకున్నాయి తప్ప... ఈశాన్య భారతంలో బిజెపి, సంఘ పరివార్ పెంచి పోషిస్తున్న సంకుచిత అస్తిత్వ రాజకీయాల వల్ల కాదని భగవత్ అనుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. భగవత్ వ్యక్తం చేసిన అభిప్రాయాలనే అదే రోజు ఢిల్లీలో దసరా ర్యాలీలో ప్రధాని మోడీ కూడా వ్యక్తం చేశారు. కులతత్వం, ప్రాంతీయవాదం పేరుతో దేశాన్ని విభజించడానికి ప్రయత్నిస్తున్న శక్తులను ఓడించడం గురించి ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద ఆర్ధిక వ్యవస్థగా భారత్‌ను తయారు చేసేందుకు తాను ప్రయత్నిస్తున్న సమయంలో, కులతత్వం ద్వారా దేశాన్ని విభజించే సాధనంగా కులగణన డిమాండ్‌ను మోడీ చూస్తున్నారు. అయోధ్యలో రామాలయాన్ని ప్రారంభించడమే జాతీయ పునరుజ్జీవనానికి చిహ్నంగా మోహన్ భగవత్, మోడీలు చూస్తున్నారు. విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా దీన్ని ఒక సాంస్కృతిక ఐక్యతా చిహ్నంగా వారు చూపుతున్నారు.

భగవత్, మోడీలు చేస్తున్న ప్రసంగాలు చూస్తుంటే, హిందూత్వ నిరంకుశ రాజ్యస్థాపన దిశగా వారి యత్నాలు ఉన్నాయనేది స్పష్టం. అన్ని 'పరాయి' శక్తులను ఏరిపారేసేందుకు విద్యా వ్యవస్థను, బహుళ సంస్కృతుల వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటారు. ఈ వినాశకరమైన, ప్రమాదకరమైన లక్ష్యాన్ని సాధించేందుకు ఆర్ఎస్ఎస్, మోడీ ప్రభుత్వం పూర్తిగా పెనవేసుకుని తన విశృంఖుల రూపాన్ని ప్రదర్శిస్తున్నాయి.

# వాస్తవాలను భరించలేని ఫాసిస్టు ప్రభుత్వం




గత కొన్నేళ్ళుగా ప్రపంచ ఆకలి సూచికలో మన స్థానం అధమ స్థాయిలో ఉంటోంది. అది కూడా దిగజారుతూ వస్తోంది. ఒకవైపు ఆకలి తీవ్రత, ఆకలిగొన్నవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతూ వుండడం, మరొక వైపు మన జిడిపి నానాటికీ పెరుగుతూ వుండడం–ఈ రెండు ధోరణులూ ఏక కాలంలో వ్యక్తం ఔతున్నాయి. ఈ ధోరణి నయా ఉదారవాద ధానాలతోబాటు కానవస్తోంది. అన్ని ఫాసిస్టు సంస్థలకూ ఒక ఉమ్మడి లక్షణం ఉంటుంది. వాళ్ళు జనం మీదకు వదిలే ప్రచారం బూటకం అని రుజువు చేసే ఆధారాలను వాళ్ళు పూర్తిగా తిరస్కరిస్తారు. ఆ ఆధారాలు వాస్తవమే అయినా ఆ విషయాన్ని ఒప్పుకోరు. మన దేశంలో అధికారంలో ఉన్న హిందూత్వ శక్తులు కూడా ఇదే మాదిరిగా ఉన్నారు. తమ ఆధ్వర్యంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక వేగంతో అభివృద్ధి చెందుతున్న దేశంగా దూసుకుపోతోందని, ఇంత మంచి పాలనను గతంలో ప్రజలు ఎన్నడూ చూసి వుండలేదని వాళ్ళు ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ సంస్థలు గాని, ఆఖరికి తమ ఆధీనంలో నడిచే ప్రభుత్వ సంస్థలు గాని ఆ ప్రచారానికి విరుద్ధంగా ఉన్న ఆధారాలను వెల్లడి చేస్తే అటువంటి ఆధారాలన్నీ తప్పుల తడకలని దబాయిస్తారు. ఇండియాలో ఫాసిస్టు హిందూత్వ శక్తుల ప్రచార సూక్తి చాలా స్పష్టం. "మోడీ ఏం చెప్తాడో అదే సత్యం" అన్నదే ఆ సూక్తి. అందుకు భిన్నంగా ఏ వాస్తవమైనా బైట పడితే అది తప్పు అయివుండాలి. వాళ్ళ లెక్కల్లో బహుశా అది కడు దుర్మార్గమైన ఉగ్రవాద కుట్రలో భాగం అయివుంటుంది. ఒక విషయాన్ని మొత్తంగానే తిరస్కరించడం వేరు, దానిని విమర్శనాత్మకంగా పరిశీలించడం వేరు. ఒకవేళ హిందూత్వ శక్తులు వెలుగులోకి వచ్చిన ఆధారాలను విమర్శనాత్మకంగా పరిశీలించి చర్చిస్తే అది చాలా ఉపయోగకరమైన చర్చ అవుతుంది. మేధోపరమైన మథనం ఎలా జరిగినా దాని వల్ల ఉపయోగమే. వెలికి తీసిన ఆధారాలను భిన్నమైన కోణాల నుండి పరిశీలించి నిగ్గు తేల్చడానికి గాని, ఆధారాలను సేకరించడానికి మరింత మెరుగైన పద్ధతులను అనుసరించడానికి గాని అది దారి తీస్తుంది. కాని అటువంటి మేధోపరమైన విమర్శనాత్మక చర్చ హిందూత్వ వాదులకు శక్తికి మించిన పని. వెలుగులోకి వచ్చిన వాస్తవాలను, వాటి ఆధారాలను తిరస్కరించడం ఒక్కటే వాళ్ళకి తెలుసు. ఆ ఆధారాలను, వాస్తవాలను ఎందుకు తిరస్కరించాలో ఆ కారణాలను కూడా వాళ్ళు చెప్పలేరు. మోడీ ప్రభుత్వం వాస్తవాలను, వాటికి సంబంధించిన ఆధారాలను తిరస్కరించిన మూడు సందర్భాలను నేనిక్కడ ప్రస్తావిస్తాను. మొదటిది: వినియోగదారులు చేసిన ఖర్చు గురించి 2017–18లో చేసిన జాతీయ శాంపిల్ సర్వేకు సంబంధించినది. 1950 దశకంలో ప్రముఖ గణాంక శాస్త్రవేత్త పి.సి.మహలనోబిస్ ఈ సర్వే విధానాలను రూపొందించారు. ప్రతీ ఐదు సంవత్సరాలకూ ఒక మారు జరిగే పెద్ద శాంపిల్ సర్వే అది. నిజానికి ప్రపంచంలోనే అతి పెద్ద సర్వే అది. ఐతే అటువంటి సర్వేకు సైతం కొన్ని పరిమితులు ఉండవచ్చు. ఎన్ని పరిమితులు ఉన్నప్పటికీ, అది చాలా విలువైన సమాచారాన్ని వెలికి తీస్తుంది. మన దేశంలోనే గాక విదేశాలలో ఉండే పరిశోధకులకు సైతం కొన్ని తరాల వరకూ ఉపయోగపడే విలువైన సమాచారం దాని ద్వారా లభిస్తుంది. 2017–18 సర్వే భారతదేశంలో పెరుగుతున్న పేదరికం ఎంత దయనీయంగా ఉందో వెల్లడించింది. దాంతో మోడీ ప్రభుత్వం ఆ సర్వే వివరాలను బహిరంగ పరచనివ్వలేదు. అంతేగాక, అటువంటి సర్వేలు ఇకముందు జరగకుండా నిలుపు చేసేసింది. ప్రభుత్వం ఆ వివరాలను తొక్కిపెట్టేలోపే అందులో కొన్ని వివరాలు బైటకొచ్చాయి. వాటిని బట్టి చూస్తే గ్రామీణ భారతంలో రోజుకు తలసరి కనీసం 2200 కేలరీల శక్తిని ఇచ్చే ఆహారాన్ని పొందలేకపోతున్న ప్రజలు 2011–12 నుండి 2017–18 మధ్య కాలంలో 68 శాతం నుండి 78.5 శాతానికి పెరిగారు. ఈ సర్వే వివరాలను చూసి ప్రభుత్వం అప్రమత్తం అయ్యేబదులు ఆ సర్వే వివరాలను మొత్తంగా తొక్కిపెట్టివేయడమే కాకుండా, ఇకముందు ఆ తరహా సర్వేలు అనేవి అసలు జరగరాదని ఆదేశించింది! ఆ సర్వేపై సందేహాలు ఉంటే మళ్ళీ తాజాగా సర్వే జరపమని ఆదేశించి వుండవచ్చు (గతంలో 2009–10 సర్వే కూడా పేదరికం స్థాయి చాలా ఎక్కువగా ఉన్నట్టు వెల్లడిస్తే అప్పటి యుపిఎ ప్రభుత్వం 2011–12లో మళ్ళీ సర్వే జరపాలని ఆదేశించింది). లేదా ఒక నిపుణుల కమిటీని నియమించి ఆ సర్వే వెల్లడించిన విషయాల ప్రభావం ఏమిటో, పరిస్థితులను చక్కదిద్దే మార్గాలు ఏమిటో సూచించమని కోరవచ్చు. కాని మోడీ ప్రభుత్వం ఏకంగా ఆ సర్వే వివరాలనే కప్పిపెట్టింది. తాము చేసే ప్రచారానికి భిన్నంగా ఉండే వాస్తవాల పట్ల ఫాసిస్టు శక్తులు ప్రతిస్పందించే తీరు ఈ విధంగానే ఉంటుంది. నా రెండో ఉదాహరణ ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేకు సంబంధించినది. ఈ సర్వే 2019–21 మధ్య నిర్వహించారు. 2015–16లో జరిపిన 4వ సర్వే నాటికే చిన్న పిల్లలలోను, మహిళలలోను అధికంగా ఉన్న రక్తహీనత 5వ సర్వేలో మరింత తీవ్ర స్థాయికి చేరినట్టు తేలింది. 6 నెలల నుండి 5 ఏళ్ళ లోపు ఉన్న పిల్లల్లో రక్తహీనత 59 నుండి 67 శాతానికి చేరింది. వారిలో ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రక్త హీనత ఉన్నవారు 30.6 నుండి 38.1 శాతానికి పెరిగారు. స్వల్ప స్థాయిలో రక్తహీనత ఉన్నవారు 28.4 నుండి 28.9 శాతానికి, అంటే స్వల్పంగానే పెరిగారు. ఇక 49 ఏళ్ళ వరకు వయస్సు ఉన్న మహిళలలో రక్తహీనత 53 నుండి 57 శాతానికి పెరిగింది. వారిలో కూడా ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రక్తహీనత ఉన్నవారి శాతం 28.4 నుండి 31.4 శాతానికి పెరిగింది. మహిళలతో పోల్చితే పురుషులలో రక్తహీనత తక్కువే ఉంది. అయినప్పటికీ, 49 ఏళ్ళ లోపు పురుషులలో రక్తహీనత 23 నుండి 25 శాతానికి పెరిగింది. వారిలో ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రక్తహీనత ఉన్న వారు 5 నుండి 8 శాతానికి పెరిగారు. సగటు రక్తహీనత స్థాయి కన్నా గ్రామీణ ప్రాంతంలో జీవించే పిల్లలు, పెద్దల్లో రక్తహీనత ఉన్నవారి శాతం, తీవ్ర స్థాయిలో ఉన్నవారి శాతం ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలలో దీని తీవ్రత బాగా ఎక్కువగా ఉంది. ఈ వాస్తవాల పట్ల ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది? నిపుణులను రంగంలోకి దించి, ఆ వాస్తవాలను నిగ్గు తేల్చి, పెరుగుతున్న రక్తహీనతను అరికట్టేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టడం పోయి, ప్రజల ఆరోగ్యం పట్ల ఏ మాత్రమూ శ్రద్ధ కనపరచకుండా, ఆ సర్వే నిర్వహించిన అంతర్జాతీయ జనాభా అధ్యయన సంస్థ డైరక్టర్‌ను విధుల నుండి సస్పెండ్ చేసింది (ఆ డైరక్టర్ వెనువెంటనే రాజీనామా చేశారు. రాజీనామా చేయగానే ఆ సస్పెన్షన్ ను రద్దు చేశారు. దీనిని బట్టి సస్పెండ్ చేయడానికి చూపించిన కారణాలు బూటకం అని స్పష్టం ఔతోంది)! వాస్తవాల పట్ల ఫాసిస్టులు ఏ విధంగా ప్రతిస్పందిస్తారు అనేదానికి ఈ ఉదంతం మరో ఉదాహరణ. నా మూడో ఉదాహరణ ప్రపంచ ఆకలి సూచికకు సంబంధించినది. ఆకలి బాగా స్వల్ప స్థాయిలో ఉన్న దేశాలను ఈ సూచిక తయారీకి పరిగణన లోకి తీసుకోరు. 2023కు సంబంధించిన ఆకలి సూచికలో 125 దేశాలకు గాను మన దేశం 111వ స్థానంలో ఉంది. మన పొరుగునే ఉన్న పాకిస్తాన్ 102వ స్థానంలో, బంగ్లాదేశ్ 81వ స్థానంలోను, శ్రీలంక 61వ స్థానంలోను, నేపాల్ 69వ స్థానంలోను ఉంటే మనం మాత్రం 111వ స్థానంలో ఉండడమే కాకుండా ఏటికేడూ ఆ స్థానం ఇంకా దిగజారుతోంది ! ఇంత కలవరపరిచే ఈ నిర్ధారణల పట్ల ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది? చిన్నపాటి ఆందోళన కూడా వ్యక్తం చేయలేదు. ఏ పాటి శ్రద్ధా కనపరచలేదు. ఆ నిర్ధారణలను మొత్తంగా తిరస్కరించింది. ఒక కేంద్ర క్యాబినెట్ మంత్రి ఏకంగా హాస్యాస్పదమైన, తెలివితక్కువ వ్యాఖ్యలు కూడా చేశారు. ఈ ప్రపంచ ఆకలి సూచికను లెక్కించడానికి నాలుగు కొలబద్దలను ప్రాతిపదికగా తీసుకుంటారు. అవి (1) పోషకాహార లోపం, (2) 5 ఏళ్ళలోపు పిల్లల్లో మరణాల రేటు, (3) పిల్లల్లో ఎదుగుదల లేకుండా గిడసబారిపోవడం, (అంటే వయస్సుకు తగ్గ ఎత్తుకు ఎదగకపోవడం), (4) పిల్లల్లో కృశించిపోయే లక్షణం (అంటే ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం). ఆకలి సూచిక లెక్కకు పెద్దవాళ్ళను కాకుండా పిల్లల పరిస్థితినే అతిగా లెక్కలోకి తీసుకున్నారన్న ప్రభుత్వ వాదన కాస్సేపు సరైనదే అనుకుందాం. కాని, తక్కిన ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో పిల్లల పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నదన్న చేదు వాస్తవాన్ని ఆకలి సూచిక వెల్లడిస్తోంది. దానిని ఏ మాత్రమూ నిర్లక్ష్యం చేయలేం. అటువంటప్పుడు ప్రభుత్వం చెప్పే సాకుల ప్రాతిపదికన ప్రపంచ ఆకలి సూచిక నిర్ధారణలను తోసివుచ్చడం ఏ మాత్రమూ తగదు. ఇంతకూ సదరు మంత్రిగారేమని శలవిచ్చారు? రోజంతా ప్రయాణంలో ఉన్నందువల్ల తానూ ఆకలిగా ఉన్నానని, ఒకవేళ ఎవరైనా ఫోను చేసి అడిగితే ఆ విషయాన్నే చెప్పేదానినని, అప్పుడు తానూ పోషకాహార లేమితో బాధపడుతున్న వ్యక్తిగానే లెక్కించబడతానని ఆమె అన్నారు. ఆకలి సూచికను లెక్కించడానికి మన దేశంలో 3000 మంది నుండి మాత్రమే వివరాలు సేకరిస్తారు గనుక ఆ సూచిక నిర్ధారణలను పట్టించుకోనక్కరలేదని అమె అన్నారు. ఈ సందర్భంలో మూడు విషయాలను స్పష్టం చేయాలి. ప్రపంచ ఆకలి సూచికను లెక్కించడానికి ఉపయోగించే కొలబద్దల్లో పోషకాహార లభ్యత అన్నది ఒక్క కొలబద్ద మాత్రమే. పైగా పోషకాహార లేమిని లెక్కించడానికి కేవలం వ్యక్తులు చెప్పినదాన్నే కాకుండా అధికారికంగా ప్రభుత్వాలు రూపొందించే సమతుల్యాహార లభ్యత గణాంకాలను కూడా లెక్కలోకి తీసుకుంటారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టాక వినిమయదారుల ఖర్చు తీరుతెన్నులను సేకరించే విధానానికి స్వస్తి చెప్పింది. కనుకనే నేరుగా కొంతమందిని కలిసి వారినుండి వివరాలు సేకరించవలసిన అగత్యం ఏర్పడింది. గత కొన్నేళ్ళుగా ప్రపంచ ఆకలి సూచికలో మన స్థానం అధమ స్థాయిలో ఉంటోంది. అది కూడా దిగజారుతూ వస్తోంది. ఒకవైపు ఆకలి తీవ్రత, ఆకలిగొన్నవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతూ వుండడం, మరొక వైపు మన జిడిపి నానాటికీ పెరుగుతూ వుండడం–ఈ రెండు ధోరణులూ ఏక కాలంలో వ్యక్తం ఔతున్నాయి. ఈ ధోరణి నయా ఉదారవాద విధానాలతోబాటు కానవస్తోంది. ఈ ఫాసిస్టు శక్తులు అధికారం లోకి రాకముందు నుండీ ఇదే ధోరణి ఉంటూ వచ్చింది. వాళ్ళు అధికారంలోకి వచ్చాక ఆ ధోరణి మరింత ముదిరింది. కొందరు వ్యక్తుల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందించడం వల్ల ఈ ఆకలి సూచికను మంత్రిగారు తప్పుబట్టారు. వినిమయదారుల సర్వేకు బిజెపి ప్రభుత్వం స్వస్తి చెప్పింది గనుకనే ఆ వ్యక్తిగత సర్వే అవసరమైంది. పైగా బిజెపి అధికారంలోకి రాకముందు నుండీ ఆకలి సూచికలో మన స్థానం దిగజారుతూ వస్తోంది. అందుచేత మంత్రిగారి వాదన చెల్లదు. పైగా, ఈ సూచికను రూపొందించడం కోసం అన్ని దేశాల్లోనూ వ్యక్తుల నుండి సమాచారం సేకరిస్తున్నారు. చాలా దేశాల్లో మనకున్న గణాంక వ్యవస్థ వంటి పటిష్టమైన వ్యవస్థలు లేకపోవడమే దానికి కారణం. ఇక మన స్థానం దిగజారిపోవడం అనే ధోరణి వ్యక్తుల నుండి సమాచారం సేకరించే పద్ధతిని అనుసరించక ముందునుంచీ కనిపిస్తూ వుంది. ఒకవక్క మన జిడిపి పెరుగుతున్నప్పటికీ, పలు సంస్థలు వేర్వేరు ఆధారాల ప్రాతిపదికలను ఉపయోగించి రూపొందించిన సూచికలు మన దేశంలో పోషకాహార లేమి ఎక్కువగా ఉన్నదని, పైగా నానాటికీ అది మరింత ఎక్కువగా పెరుగుతోందని సూచిస్తున్నాయి. ఈ వాస్తవాన్ని చాలా తీవ్రంగా పరిగణించాలి. మన దేశాన్నేలుతున్న ఫాసిస్టు తరహా ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ ఆ సూచికల నిర్ధారణలను తిరస్కరిస్తోంది. తద్వారా తన అసలు స్వభావాన్ని బైటపెట్టుకుంటోంది. ఈ ధోరణి ఇదేవిధంగా కొనసాగితే, మన దేశంలో చాలా శ్రద్ధతో పలు దశాబ్దాల కృషితో నిర్మించుకున్న గణాంక వ్యవస్థను ఈ ప్రభుత్వం అతి త్వరలోనే నాశనం చేయకమానదు.

## కెసిఆర్ మాయ మాటలకు మోసపోయాం



చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజాపాలన):కెసిఆర్ చెప్పిన మాయమాటలు విని మోసపోయామని ,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎర్రని కొటాల గ్రామ ప్రజలు యువకులు అన్నారు.మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో నీ మల్లారెడ్డి గూడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం బిఆర్ఎస్ పార్టీ 80 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. – చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అభ్యర్థి భీం భరత్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు నమ్మకం కలిగి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల గ్రామ సర్పంచ్,%ళూాజూ% చైర్మన్లు, మహిళా పార్టీ అధ్యక్షురాలు, చేవెళ్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్,%వఇ% ఉపసర్పంచ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హత్య రాజకీయాలు మానుకోవాలి: బీఆర్ఎస్ నేతలు



మేడిపల్లి, అక్టోబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తితో దాడి చేయటాన్ని బీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నాడు హబ్సిగూడ రాగిడి లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి మీద దాడి చేయడం అమానుషమైన చర్య అని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతమని తెలిసి నిరాశతో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులకు దిగుతున్నారాని వారు ఆరోపించారు.తమ నేతలను భౌతికంగా అంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని వారు మండిపడ్డారు. థర్డ్ రెట్ క్రిమినల్ ను టిపిసిసి ప్రెసిడెంట్ గా నియమించనప్పుడే ఇలాంటి ఘటనలను ఊహించుకోవచ్చు అని వారు అన్నారు.ప్రజాస్వామ్యంలో హింస,హత్య రాజకీయాలకు తావు లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు అరటికాయలు భాస్కర్, శ్రీకాంత్ గౌడ్, బన్నాల ప్రవీణ్, బాబు యాదవ్, గుడి మధుసూదన్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, పల్లె నర్సింగరావు, డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు బీవీ చారి, ముస్తాక్, నాయకులు సోమిరెడ్డి, జల్లి మోహన్, కొంపల్లి రవీందర్, పూడూరి జితేందర్ రెడ్డి, సంజయ్ జైన్,కాలేర్ జై నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుంది: బిఆర్ఎస్ పార్టీ



మధిర అక్టోబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుంది.దుబ్బాక బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై అత్యాయత్నం దుశ్చర్య గా కమల్ రాజ్ అబివర్ణించారు. గతంలో ముఖ్యమంత్రి సీటు కోసం 400 మందిని పొట్టన పెట్టుకొన్న చరిత్ర కాంగ్రెస్కు ఉందన్నారు.కాంగ్రెస్కు హత్యా రాజకీయాలు కొత్త కావన్నారు. ఐటీ విషయంలో హైదరాబాదు నేడు బెంగళూరును దాటిపోయిందన్నారు.అక్కడ బిజెపి మత విధానాలే ఐటీ విషయంలో బెంగళూరు వెనకబడిందన్నారు. నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో విద్యుత్తులు అభివృద్ధిలో భారతదేశానికి తలమానికంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతిపాలువుతుందాన్నారు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రావూరి శ్రీను కనుమ వెంకటేశ్వరరావు శీలం వెంకటరెడ్డి రంగశెట్టి కోటేశ్వరావు కృష్ణ ప్రసాద్ మాధవి అప్పారావు రాఘవ భాస్కర్ రెడ్డి ఇక్బాల్ కరివేదల సుధాకర్ సత్యంబాబు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆటో, టిప్పర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించిన వారికే ఎన్నికల్లో మద్దతు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): గత ఇరవై ఐదు సంవత్సరాలనుండి నుంచి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ నందు 5 రూపాయనలునుంచి 10 రూపాయల నుంచి రిక్షాలతో చెత్త తరలిస్తు జీవనోపాధి కి పొందుతున్నామని తాము ఎన్నిసార్లు తమ సమస్యల గురించి అడిగినా రిక్త హస్తాలే ఎదురయ్యాయని తెలంగాణ జి హెచ్ ఎం సి స్వచ్ఛ ఆటో,టిప్పర్, రిక్షా కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ తమ ఆవేదనను వ్యక్తం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో జె ఎ సి చైర్మన్ ఈ సూరన్న, ఫౌండర్ చైర్మన్ వీరేష్ తో కలిసి మాట్లాడుతూ 2015లో మన తెలంగాణ ప్రభుత్వం మాకు స్వచ్ఛ ఆటో, టిప్పర్స్ కేటాయించడం జరిగిందని,దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా, లక్షమంది కార్మికులు వీటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా తమ డిమాండ్ లను వెల్లడించారు. కార్మికులు అనారోగ్యబారిన పడినప్పుడు హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని లేదా తమకు హెల్త్ కార్డు ఇవ్వవలసిందిగా కోరారు.మెయింటేనేన్స్ భారం పడకుండా కొత్త స్వచ్ఛ ఆటోలను ఇవ్వాలి.కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె ఎ సి నాయకులు రామాంజనేయులు, రంగనాయకులు, చిన్న నర్సింహా, కిష్టప్ప, నగేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్నికల్లో పోటీకి సిద్ధం: అప్నీ ప్రజా హిత్ పార్టీ...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): రైతుల శ్రేయస్సు కోసం అప్ని ప్రజా హిత్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు పార్టీ తెలంగాణ ఎన్నికల ఇంచార్జి ప్రశాంత్ వాసుదేవ్ కాంబ్లే తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మీడియా ఇంచార్జి హరీష్ ఉరుకుడే తో కలిసి మాట్లాడుతూ నాగపూర్ వేదిక గా అప్ని ప్రజా హిత్ పార్టీ ని సచిన్ పాటిల్ ప్రారంభించినట్లు రానున్న తెలంగాణ ఎన్నికలలో ఇప్పటికే 70 కి పైగా స్థానాలలో అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.రైతుల హక్కులు, ఉపాధి, యువతకు పరిశ్రమలో అవకాశాల కోసం, దేశంలో మంచి పరిస్థితులు నెలకొనేలా కృషి చేసేందుకు అప్నీ ప్రజా హిత్ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు.నాణ్యమైన విద్యావిధానం ఉచితంగా ఉండేలా ప్రతిపాదన తీసుకువస్తామని, యువతకు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామన్నారు.

## అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న సాయి ప్రసాద్ పై ఈగ వాలినా సహించం : తెలంగాణ గంగపుత్ర చైతన్య సమితి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):మల్కాజిగిరి నియోజకవర్గం బిజెపి యువ మోర్చా జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్ అలియాస్ టీం సాయి ని హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించిన వ్యక్తులను వారి వెనుకున్న అసలు కుట్ర దారులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని తెలంగాణ గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గంగపుత్ర సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో శాసన సభ్యులుగా ఉన్నటువంటి మైనంపల్లి హనుమంతరావుపై నేరుగా ఆరోపణలు చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా మైనంపల్లి హనుమంతరావు అనుచరులు చేస్తున్నటువంటి దాడులు, భూకబ్జాల పై పోరాడుతున్నటువంటి టీం సాయి మీద ఎమ్మెల్యే అనుచరులే హత్యకి కుట్ర చేస్తున్నట్టు ఆరోపించారు. హత్యాయత్నం లాంటి విపరీత చర్యలకు పాల్పడుతున్న మైనంపల్లి హనుమంతరావు, అతని అనుచరుల చర్యలను గంగపుత్రులు మూకుమ్మడిగా ఖండిస్తున్నామని, రాజకీయంగా ఎదుగుతున్న బడుగు బలహీన వర్గానికి చెందిన టీం సాయిని కుట్ర చేసి అంతమొందించడానికి ప్రయత్నిస్తున్న ఇలాంటి వ్యక్తుల దాష్టికాలని ఖండించాలని అన్ని పార్టీలలో ఉన్న పలువురు బీసీ నేతలకు,మేధావులకు, సంఘాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు కైరంకొండ నర్సింగ్, మెట్టు ధన్ రాజ్, సురేష్, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చామకూర మల్లారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ మంజుల రవీందర్ ప్రచారం



మేడిపల్లి, అక్టోబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి మద్దతుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్లోని విహారికా కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి, చామకూర మల్లారెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షుడు పంగ యాదగిరి, వర్కింగ్ అధ్యక్షులు రమణారెడ్డి, విహారిక కాలనీ అధ్యక్షులు ఎస్ సుధాకర్, దంతూరి వెంకటేష్ గౌడ్, సత్యం చారి, యూత్ అధ్యక్షులు బత్తి సుమిత్ పాల్ రెడ్డి, కాటపాక అశోక్, కాటపాక సుధాకర్, సంతోష్, సంపత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికి దళిత సంఘాలు సంపూర్ణ మద్దతు



మేడిపల్లి, అక్టోబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి):ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన దళిత సంఘాలు బీఆర్ఎస్ పార్టీకి మరియు ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి దళిత సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి కృష్ణమూర్తి మరియుటీఎంఆర్పీఎస్ ఇటిక రాజు, ప్రజా సైన్యం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు విద్య, ఆరోగ్య, ఉద్యోగ, దళిత బంధు వంటి పథకాలను అమలు చేసి దళితుల అభివృద్ధికి పాటుపడిందని తెలిపారు. ఇతర కులాలకు కూడా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యావత్ దళితులు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. హైదరాబాద్ నడిబొడ్డున దళితుల కోరుకున్న విధంగా 125 ఫీట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం యావత్ దళిత జాతి గర్వపడుతుందని తెలిపారు. ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నారని, వారికి మా సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతూ, బండారు లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడానికి దళితులందరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఆరోగ్యం, టిఎంహెచ్డీ వ్యవస్థాపక అధ్యక్షులు కనుకరాజు, టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు మారుమాముల మల్లేష్, టీఎంహెచ్డీ వి మధు, టీఎంహెచ్డీ జిల్లా అధ్యక్షురాలు ఎస్ అనిత, టీఎంఆర్పిఎస్ సభ్యులు జె రామయ్య, కరవెల్లి మంగ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల సందర్భంగా బాణాసంచలు తో సంతోషం వ్యక్తం చేసిన మున్సిపల్ అధ్యక్షులు రావుల వీరేశం



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 31 ప్రజాపాలన ప్రతినిధి :టీడీపిపార్టీజాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కి బైల్ వచ్చి జైల్ నుండి వడుధల అయిన సందర్భంగా మద్దతు తెలుపుతూ బానా సంచలు పేల్చుతు స్వాగతం తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% తుర్కా యంజాలు మునిసిపాలిటీ అద్యక్షులు రావుల వీరేశం ,జనరల్ సేకరేటరీ ఇందర్ జి సీనియర్నాయకులు,కొంగర దాసు వెంకటేశ్ , శ్రావణ్ కుమార్ చారికొహెడ , మురళీ గౌడ్ ఇంజాపూర్ గడ్డం దాసు ,నర్సింహ , రవినాయక్ , సెక్రటరీ చక్రధర్ కార్యకర్తలు అభిమానులు నాయాయకులు సంతోషం తో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .



















# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్దంతి వేడుకలు



మధిర అక్టోబర్ 31 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇందిరాగాంధీ 39 వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారతదేశ ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశం కోసం అన్ని వర్గాల ప్రజలకు కోసం ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మేలు చేశారని వారు తెపారు అనంతరంస్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ39వ వర్ధంతి వేడుకలు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,భారతదేశ ఉక్కు మహిళ, దేశ ఏకైక మహిళ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు..ఇందిరా గాంధీ మన దేశానికి మూడవ ప్రధానమంత్రి, మన దేశానికి నాలుగు సార్లు మొత్తం 16 సంవత్సరాలు ప్రధానమంత్రిగా వ్యవహరించారనీ, పేద బుడుగు బలహీన వర్గాల ప్రజలకు భూములు,ఇల్లులు పంపిణీ చేసిన ఘనత కూడా ఇందిరా గాంధీ కి దక్కుతుందన్నారు..భారత చరిత్రలో హత్యకు గురైన మొట్టమొదటి భారత ప్రధానమంత్రి కూడా ఇందిరా గాంధీ గారే అన్నారు..దేశ ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఘనత ఇందిరా గాంధీ కుటుంబానికే దక్కుతుందనీ, దేశ ప్రజలకు శ్రీమతి ఇందిరా గాంధీ చేసినటువంటి సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మున్సిపాటీ కౌన్సిలర్ కోనధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణా నాయక్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం బాబు, మువ్వా వెంకయ్య బాబు, పారుపల్ల విజయ్ కుమార్, కోట వెంకటకృష్ణ, టీవీ రెడ్డి, యన్నం కోటేశ్వరరావు, సంపసాల రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, బిట్ర ఉద్దండయ్యా, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, యర్రగుంట రమేష్, కోటా డేవిడ్, పగిడిప్ల డేవిడ్, బాహాటం శ్రీనివాసరాజు, గుండె వెంద బాలాజీ, గద్దల విజయ్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు కోన సుచరిత, పువ్వాళ ఇందుమతి, సిద్ధంశెట్టి తేజ, బాహాటం వనజ, కోమాకుల రమ, లక్ష్మీ స్వాతి, అద్దంకి మంజీరా, యన్నం రజిని.. మరియు వివిధ హోదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఆరోగ్యం మహాభాగ్యం ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలోపలు గ్రామాల్లో స్పెషల్ డ్రైడే



మధిర అక్టోబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధి లో పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డా. బి సాయి పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున పారా మెడికల్ సిబ్బంది పట్నంలో గ్రామాల్ల ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ దోమలు పుట్టకుండా దోమలు కుట్ట కుండా ప్రజలకు తెలియజేస్తూ వారిని పరిసరాల పారిశుధ్యంపై చైతన్య పరుస్తున్నారు. ఎప్పుడు నుండోపురాతన గాబులు నీటితోట్టులు వాడకుండా అలా వదిలేయటం వలన దోమలు గ్రుడ్డులు పెట్టి లార్వా తయారై అది దోమగా మారి మనలను కాటు వేస్తుంది. దీని వలన మలేరియా చికెన్ గున్య డెంగీ మెదడువాపు జబ్బులు వస్తాయని ఫీల్డ్ సూపర్ వైజర్ సిబ్బంది మంగళవారం నాడు పలు గ్రామాల్లోఆరోగ్య సిబ్బంది ఐకేపీ అంగన్వాడీ జిపి సిబ్బందితో దెందుకూరు ఖమ్మంపాడు చిలుకూరు గ్రామాలు సందర్శించి డ్రై డే కార్యక్రమంలో భాగంగా పాత గాబులను బోర్లించే ప్రక్రియచేపట్టారు.ఎప్పుడు నుండో నీటి తోట్లను నీరు లేకుండా బోర్లించి పెట్టాలి అని లేదా మట్టి పోసి మొక్కలు పెంచుకోవచ్చు అని వివరించినారు.సీజనల్ మరియు వైరల్ ఫీవర్స్ రాకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి అని సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో డా. హేమలత పి హెచ్ ఎన్ పద్మావతి హెచ్ ఇ ఒ సనప గోవింద్ హెచ్ ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ ఎస్ లంకా కొండ య్య హెచ్ వి కౌ సెల్యా ఎమ్ ఎల్ హెచ్ పి లు భార్గవి చౌదరి ఐశ్వర్య అఖిలా ఎ ఎన్ ఎమ్ లు విజయకుమారి భారతి వై లక్ష్మి లీలా జె విజయలక్ష్మి రాజేశ్వరి విజయకుమారి నాగమణి సునీలా రాణి బి ఆరుణ హెచ్ ఎ లు జీ శ్రీనివాస్ ఎస్ నాగేశ్వరరావు ఆశ లు తదితరు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే మున్సిపాలిటీ అభివృద్ధి :లింగాల కమల్ రాజ్



మధిర రూరల్ అక్టోబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ అభివృద్ధిలో దూసుకుని వెళ్తూ నాకు ఓటేసి ఆశీర్వదించండి మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ అభివృద్ధి చేసి చూపిస్తా మీ వెన్నంట ఉంటూ నడుస్తా నాకు మద్దతు ఇవ్వండి కారు గుర్తుకే మీ ఓటు వేయండి కెసిఆర్ ప్రభుత్వానికి అండగా నిలుస్తూ మధిర గులాబీ జెండా ఎగరవేదం అదే కాకుండా మున్సిపాలిటీలు అభివృద్ధిలో భాగంగారూ.30 కోట్ల రూపాయలతో మధిర పట్టణం లో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయిమళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలి శాంతి థియేటర్ నుండి ఆర్ వి కాంప్లెక్స్ మీదగా ప్రచారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు, తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. మంగళవారంనాడు శాంతి థియేటర్ నుండి ఆర్ వి కాంప్లెక్స్ పలు వ్యాపారం కలుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.అలానే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మధిర పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పార్కుల నిర్మాణం సహా కోట్లాది రూపాయల అభివృద్ధిని మధిర కు అందించిన ఘనత కేసిఆర్ దే అన్నారు.. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో ఓటేసి ఆశీర్వదించాలని తద్వారా మీ అందరికీ అండగా నిలబడి ప్రజలందరి సహకారంతో మధిర ను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.. రూ.30 కోట్ల రూపాయలతో మధిరపట్టణంలో పలుఅభివృద్ధి పనులుకొనసాగుతున్నాయన్నారు.మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ప్రచారం ముందుకు తీసుకోవాలి వారు తెలిపారు అనంతరం పలు పార్టీల నుండి బి ఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ విద్యాలత వెంకటరెడ్డి సొసైటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ కపిల్వాయి జగన్మోహన్రావు రావూరి శ్రీను కనుమూరు వెంకటేశ్వరరావు చిత్తారు నాగేశ్వరావు అరికి శ్రీను మాధవి మాధురి అప్పారావు బి విఆర్ మేడికొండ కిరణ్ కళ్యాణి జీవి రెడ్డి భాస్కర్ రెడ్డి నారాయణ రావ ఓటేసి ఆశీర్వదించండిబాబురావు కరివేదల సుధాకర్ బంధం శీను రాఘవ శంకరాచారి పలువురు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తుంది



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తుందని పాండు కాంగ్రెస్ అభ్యర్థి బి నా రెడ్డి బి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు పెద్దముల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ అదేవిధంగా కౌలు రైతుకు 12 వేల రూపాయలు రైతులకు పగిలినల రూపాయలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఒక ఐదు లక్షలు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు . అదేవిధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ,భారత జనతా పార్టీ పాలనలో సమస్యలు పేరుకుపోయాయని ప్రజల సంక్షేమం గురించి పట్టి పట్టించుకునే నాథుడే లేడా అని ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబం ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. నియామకాలు ఉత్తిమటగా మిగిలాయని అదే విధంగా దళితులకు మూడెకరాల భూమి ఉత్తి మాటేనని దళిత బంధు మాటనని కొన్ని గ్రామాల్లో దళిత బంద్ రాలేదని ఆవేదన వ్యక్తం, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులను చిన్నచూపు చూశారని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అదేవిధంగా ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రాంత వాసులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పెద్దముల్ మండలంలోని హన్మాపూర్, గిర్మాపూర్ , గోట్లపల్లి ,ఉస్మాత్ పూర్, ఇందూర్ ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి ధారాసింగ్ పెద్దెముల మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చంద్రప్ప. గోరేపాషా, అభిలాల, లాల్ పాషా తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగెలుపే లక్ష్యంగా మున్సిపాలిటీలో విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్న మల్లు నందిని విక్రమార్క



మధిర రూరల్ అక్టోబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో9, 10 డివిజన్లో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మల్లు లిభట్టి విక్రమార్కసతీమణి లిమల్లు నందిని విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయబోయే హామీలను ప్రతి ఒక్కరికీ వివరించారు రానున్న 30 రోజుల్లో ఎన్నికల్లో భాగంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ తొమ్మిదేళ్లు కేసీఆర్ ప్రజలను మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్ వస్తే ప్రతి ఒక్కరికీ ఇండ్లు కట్టుకోడానికి 5 లక్షలు, కాంగ్రెస్ పార్టీ మహిళలకు భరోసా పథకం కింద 2500 రూపాయిలు ఇస్తుంది అని, ప్రతి గృహిణి కి 200 యూనిట్ల లోపు ఇంటికి విద్యుత్ ఉచితం అన్నారు. కాంగ్రెస్ వస్తే ఇచ్చిన హామీలు మొత్తం కచ్చితంగా అమలు చేస్తుందని, గత పదేళ్లుగా పేదలను పీడించిన ఈ ప్రభుత్వం పోతే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో 500 కే గ్యాస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మహిళలు మొదలగు వారు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ కోఆప్షన్ నెంబర్ బిజెపిలో చేరిక



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 31 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ కో ఆప్షన్ మెంబర్ టేకుల రాంరెడ్డి ని , కే.మైపల్ ని, టీ.హనుమంత్ రెడ్డి ని, అజయ్ ని, బి. రవి ని, శ్రీకాంత్ చారి ని, సత్యం ని,మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిజెపి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ అన్న ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ప్రదన కార్యదర్శి ఆడెపు రాఘవేంద్ర స్వామి,జోరిగల అశోక్ కుమార్ బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, యువమార్చ అసెంబ్లీ కన్వీనర్ బొక్క బాలవర్ధన్ రెడ్డి ,ముత్యాల అనీల్ గారి, ఆకుల సంతోష , రూపక మైలారం విజయ్ ,కంబాలపల్లీ శశిధర్ రెడ్డి , శ్రీను , మనీష్ ,ముత్యాల ఆదర్శ్, అభిషేక్, భారత్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కు బెయిల్ ఇవ్వటం పట్ల హర్షం వ్యక్తం చేసిన అభిమానులు



మధిర అక్టోబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోనారా చంద్రబాబునాయుడు బెయిల్ మంజూరైన సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన చంద్రబాబునాయుడు గారి అభిమానులు. కేంద్రంలో వైయస్సార్ సర్కిల్లో ఈరోజు నారా చంద్రబాబునాయుడు బెయిల్ మంజూరైన సందర్భంగా చంద్రబాబు నాయుడు అభిమానులు బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్త పరచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 53 రోజుల తర్వాత చంద్రబాబు నాయుడుకి మేలు ఇవ్వటం సంతోషకరమైన వార్తని నిజమైన నిస్వార్థపరుడు రాజకీయ నాయకుడని చంద్రబాబు అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు వంకాయలపాటి నాగేశ్వరావు కరివేదల సుధాకర్ వెంకటేశ్వరరావు సొసైటీ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ కనుమూరు వెంకటేశ్వరరావు రాఘవ అరిగి శ్రీను అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి విస్తృత ప్రచారం



మేడిపల్లి, అక్టోబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి):అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి వాడ వాడల విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కుషాయిగూడ హోల్సేల్ మార్కెట్ కాంటా యజమానులను కలిసి మద్దతు కోరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే పథకాలను వివరించారు. కాంగ్రెస్ పాలనలోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని పరమేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవ రెడ్డి, అంజి రెడ్డి, సీతారాం రెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్ది శ్రీనివాస్ గుప్త ,రమాకాంత్ రెడ్డి,మరియు కాంటా అధ్యక్షుడు కురెల్లి అశోక్, దేవేందర్ గౌడ్, నరేందర్ గౌడ్, సాయిబాబా యాదవ్, కాప్రా బాబన్న, అశోక్ చారి పాల్గొన్నారు.

## బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టిన పేషెంట్ కు బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వార ఆర్థిక సహాయం



మేడిపల్లి, అక్టోబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ నగర్ కు చెందిన జి మమతా(35) నిరుపేద కుటుంబం,,అయితే మమతా కు గత కొంతకాలంగా బ్రయిన్ లో రక్తం గడ్డ కట్టడంతో వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసిన వెంటనే బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వార వారికి ఆర్థిక సహాయాన్ని ఉప్పల్ నియొజకవర్గ బీఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు,ఇంచార్జి సాహిత్ రెడ్డి,పాలకూరి శ్రీకాంత్ గౌడ్, చాంద్ పాషా ద్వార వారికి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

## విద్యార్థులకు తప్పని ఆధార్ తిప్పలు



చేవెళ్ల అక్టోబర్ 31,(ప్రజాపాలన):రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఆధార్ నమోదు కేవైసీ నమోదు చేయించుకోవడం కోసం విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకుండా గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం అన్నారు. ఆధార్ అప్డేట్ చేయించుకోవాల్సి విద్యార్థులు, వృద్దులు గంటల తరబడి వేచిన ఆధార్ తిప్పలు తప్పడం లేదని ,సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు.ప్రజలంతా ఆధార్ నమోదు చేయించడం కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే సంబంధిత అధికారుల మొండి వైఖరి వీడి వెంటనే మండలానికి నాలుగు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం తరుపున డిమాండ్ చేశారు.


भव्य राम मंदिर बनकर हो रहा तैयार
फिर इस बार भाजपा सरकार












NOV 3
RELEASE
KEEDAA
COLA






ADITYA
TEASER
Extra
ORDINARY MAN
IN THEATERS 8TH DEC

